సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 66 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 26.06.2025

# జర్నలిస్టులపై దాడులను నివారించాలి

- సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- కమిషనర్ ప్రియాంకకు టీఎస్‌జేయూ వినతి



**హైదరాబాద్, మన చౌరాస్తా :** జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్‌మెంట్ (ఐ అండ్ పిఆర్) కమిషనర్ ప్రియాంకను కలసి వినతి పత్రం అందజేశారు. టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్‌యూజే (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబీసీడీ వర్గీకరణను తొలగించాలని కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు.



## బైక్ ఎక్కిన నాయక్..బాషా..

కేంద్ర జల శక్తి సభ్యుల బృందం బుధవారం జనగామ జిల్లాలో పర్యటించింది. జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం తాటికొండలో బృంద సభ్యులు సైంటిస్ట్ సుధీర్, డిప్యూటీ డైరెక్టర్ చరత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఆదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఇందులో భాగంగా క్కాల్వలు, కట్టలను పరిశీలించేందుకు వెళ్లిన అధికారులకు కొంత దూరం తర్వాత వారి వాహనాలు ముందుకు సాగే పరిస్థిలేదు. దీంతో కలెక్టర్ రిజ్వాన్ బాషా, ఏవో రాములు నాయక్‌తో పాటు బృందం సభ్యులు ఇలా బైక్‌లపై ఆయా ప్రదేశాలకు వెళ్లి పరిశీలించారు. - మన చౌరాస్తా, జనగామ

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# క్విజ్ పోటీల నమోదు ప్రారంభం

జనగామ, మన చౌరాస్తా : విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని పెంపొందించాలని, మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాలను వేరుచేసే అలవాట్లను విద్యార్థులకు అలవరచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. నేషనల్ గ్రీన్ కోర్ తయారుచేసిన నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (NSPC) 2025 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యా సంస్థల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనాలన్నారు 'హరిత.. జీవన విధానం' (HARIT - The Way of Life) అనే థీమ్‌పై దేశవ్యాప్తంగాఎన్ఎస్‌పీసీ పోటీని పర్యావరణ సంరక్షణ (పీఎస్‌జీ) నిర్వహిస్తోందని తెలిపారు. ఈ పోటీకి జూలై 1 నుంచి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ పోటీలు కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఫలితాలు ఆగస్టు 30న ప్రకటిస్తారన్నారు. 1వ తరగతి నుంచి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహిస్తారని EcoMitram App ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని, హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ ఉంటుందని రిజిస్ట్రేషన్ ఫీజు లేదన్నారు. మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహిస్తారని, 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు / సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చన్నారు పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి వెంటనే ఈ-సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇస్తారని తెలిపారు. ఈ పోస్టర్ ఎన్‌జీసీ కోఆర్డినేటర్, జీసీడీవో గౌసియా బేగం, ఏఎంవో శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.






# జల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

- తాగు, సాగు నీటికీ కొరత లేదు
- నీరు వృథా కాకుండా ప్రత్యేక చర్యలు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** వివిధ శాఖల ద్వారా భూగర్భ జలాల సంరక్షణ కోసం విస్తృతంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జలశక్తి అభియాన్ కింద నేషనల్ వాటర్ అవార్డ్స్2024 కొరకు కేంద్రం నుంచి అధ్యయన కమిటీ సభ్యులు కేంద్ర భూగర్భ జల శాఖ సైంటిస్ట్ డాక్టర్ ఎం.సుధీర్ కుమార్, భూగర్భ జల కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ చరణ్ బుధవారం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ జిల్లాలో భూ గర్భ జల వనరుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ప్రధాన జలవనరులైన అశ్వరావుపల్లి, చిటకోడూరు, స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ల సామర్థ్యంతో పాటు సాగు, తాగు నీటివినియోగ వివరాలను కమిటీ సభ్యులకు పి.పి.టి. ద్వారా తెలిపారు. నీటి నిర్వహణలో చేపట్టిన కార్యకలాపాలను వివరిస్తూ.. వివిధ శాఖల ద్వారా పటిష్టమైన కార్యాచరణ రూపొందించి అమలుపరుస్తున్నామన్నారు. నీటిపారుదల శాఖ ద్వారా ఆయకట్టు పెంపుదలకు కాకతీయ కాలువల మరమ్మతులు చేపట్టామని, లైనింగ్ పనులు చేపట్టామని, నీరు వృథా కాకుండా పలు చర్యలు తీసుకున్నామన్నారు. జల సంరక్షణ చర్యల వల్ల తాగు, సాగు నీరు సమృద్ధిగా ఉండటంతో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని వివరించారు. గ్రామసభల్లో భూగర్భ జలాల ఆవశ్యకతను విస్తరిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో వర్షపు నీటిని ఇంకింప చేసేందుకు ఇంకుడు గుంతలు నిర్మించామని, చెరువు, కాలువలు పూడికలు చేపట్టి నీటి సంరక్షణకు కృషి చేస్తూ, ఆయకట్టు పెంపుదల, కాలువలను పటిష్ట పరచడం ద్వారా సాగునీటి సరఫరాలో నీటి వృథాను అరికట్టమన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ తోటల సాగు విస్తీర్ణం పెంపుదల చేపట్టామన్నారు. స్ప్రింక్లర్స్, డ్రిప్ వంటి పరికరాల వినియోగంతో నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని గ్రామాలలో నర్సరీ లను నిర్వహిస్తూ.. విస్తృతంగా అన్ని చోట్ల ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని.. తద్వారా వర్షాలు బాగా పడేందుకు..నీటి సంరక్షణ దోహద పడేలా చేస్తున్నామన్నారు. రిజర్వాయర్ లో నిండా నీరు ఉండడంతో చేపల పెంపకం వల్ల సుమారు 80 వేల మంది మత్స్య కారులు లబ్ధి పొందుతున్నారన్నారు. జిల్లా నుంచి అత్యధికంగా వేరే జిల్లాలకు చేపలను ఎగుమతి చేస్తున్నారన్నారు. ఫ్రైడే.. డ్రై డే కార్యక్రమాలు చేపడుతున్నామని, నర్సరీలు, గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా మొక్కలకు నీటిని సరఫరా జరుగుతుందన్నారు. సమావేశంలో డీఆర్డీవో వసంత, నీటిపారుదల ఎస్ఈ. సుధీర్, వ్యవసాయం, ఫిషరీస్ ఇతర శాఖలకి చెందిన అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్లో జిల్లా ముందుండాలి

**జనగామ, మన చౌరాస్తా :** స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025 లో జిల్లాను దేశంలో అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో అన్ని మండలాల ఎంపీడీవో, ఎంపీవో, ఏపీఎంఎస్, ఏపీవో, అన్ని పంచాయితీ కార్యదర్శులకు ఎస్ఎస్‌జీ 2025పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరు బాగుండాలన్నారు. ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా.. సరైన పారిశుధ్య నిర్వహణకు ప్రతీ గ్రామానికి 20 చొప్పున ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు. ఎస్ఎస్‌సీ (జీ) పారామీటర్స్ అన్నీ సరిగా ఉండేలని... ప్రతి పౌరుని ద్వారా ఎస్‌బీఎం (జీ) ఎస్ఎస్‌జీ 2025 మొబైల్ యాప్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా కృషి చేసి జిల్లా ప్రతిష్టని నిలపాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారిణి స్వరూప, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి, ఎస్‌బీఎం డీసీ కర్ణాకర్ పాల్గొన్నారు.



## పాలకుర్తి పీఎస్‌ను సందర్శించిన సీపీ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం సందర్శించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబాటి నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ ఉన్నారు.

## భూగర్భజలాలపై తీసుకున్న చర్యలు ప్రశంస నీయం

స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా : కేంద్ర జల శక్తి బృంద సభ్యులు సైంటిస్ట్ సుధీర్, డిప్యూటీ డైరెక్టర్ చరణ్, ఆదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి స్టేషన్ ఘనపూర్ డివిజన్ లోని తాటికొండలో బుధవారం పర్యటించారు. తొలుత తాటికొండ రైతు వేదికలో మహిళా సంఘ సభ్యులతో సమావేశమై తాగునీటి సరఫరాపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో తాగునీటికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, బావులు, బోర్లు ద్వారా తాగునీటిని తెచ్చుకునే వారమని కాలక్రమేన ప్రభుత్వం గ్రామపంచాయతీలలో ట్యాంకులను నిర్మాణం చేసి ఇంటింటికి తాగునీరు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరుగుతున్నదని, తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవని మహిళలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వ్యవసాయ సేద్యం ఏ విధంగా చేస్తున్నారు.. పంట దిగుబడి ఎంత వస్తుంది.. అని ప్రశ్నించగా గతంలో దిగుబడి అంతంత మాత్రమే ఉండేదని ప్రస్తుతం గతం కంటే దిగుబడి రెండింతలు పెరిగిందని వ్యవసాయమే జీవనోపాధిగా మారిందని మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేస్తూ సాంకేతిక విజ్ఞానంతో ఉన్నత విద్య అభ్యసించిన యువత వ్యవసాయ సేద్యంపై దృష్టి పెడుతూ తక్కువ నీటితో జీవనోపాధి పొందడం తోటి వారికి ఆదర్శంగా ఉన్నారన్నారు. పలువురు రైతులు ముందుకు వస్తే బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆయా రంగాలలో శిక్షణ ఇప్పిస్తూ తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వసంత, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, అదనపు డీఆర్డీఏ పీడీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.








# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌కు విచ్చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి ఖలీద్ హమీద్‌కు జనగామ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. స్థానిక చౌరాస్తాలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పూలమాలలు వేసిన కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం మీటింగ్‌కు బయలుదేరారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి, ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్, జనగామ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి ని యోజకవర్గాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, విజయ్, రాజేష్ నాయక్, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు ప్రకాష్ యాదవ్, 13,14వ వార్డు అధ్యక్షులు స్టాలిన్, అజమ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు, పవన్, అరవింద్, నాని, భాస్కర్, మల్లికార్జున, రాజు తదితరులు పాల్గొన్నారు





# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

- రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట
- ఏడాదిన్నర కాలంలోనే వ్యవసాయానికి రూ.1 లక్షా 4వేల కోట్లు ఖర్చు చేశాం
- బీజేపీ తెలంగాణపై వివక్ష చూపుతోంది
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణ మాఫీ, గడిచిన 9 రోజుల్లోనే సుమారు 60 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించి కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం శివునిపల్లి లోని వ్యవసాయ మార్కెట్‌లో రూ.2 కోట్ల 12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక బిగ్ కవర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిలాఫలాకాన్ని ఆవిష్కరించి ఆధునిక బిగ్ కవర్ షెడ్డును ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ మైనారిటీ మహిళా పథకం ద్వారా 13మంది క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అలాగే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 87 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.24 లక్షల 78 వేల 500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.

తదనంతరం ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయాలని మార్కెట్ కమిటీకి, అధికారులకు సూచించారు. మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే ప్రయత్నం చేయాలని అప్పుడే రైతులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు వ్యవసాయ సంబంధిత సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విత్తనాలు, ఎరువులు మార్కెట్ ఆవరణలో అందుబాటులో ఉంచాలని, అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున, నా తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 1లక్షా 4వేల కోట్లు వ్యవసాయ రంగానికి ఖర్చు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని, రైతులను రుణ విముక్తులను చేయాలని అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణ మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఒకే ఆర్థిక సంవత్సరంలో ఇంత పెద్ద మొత్తంలో రుణ మాఫీ చేయడం రికార్డు అని తెలిపారు. గడిచిన 9రోజులలో సుమారు 60లక్షల మంది రైతులకు 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి సాయన్ని అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దీంతో పాటు సన్నాలు పండించే రైతులను ప్రోత్సాహించడని క్వింటాకు 500 బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. వీటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలోని పేద కుటుంబాలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రానున్న రోజులలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని, ప్రతిపక్షాల నోరు ముయించే విధంగా చేసి చూపెడుతామని స్పష్టం చేశారు.

## వారివి చౌకబారు విమర్శలు...

ఇన్ని రకాల ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని కడియం ఆరోపించారు. రైతు రుణ మాఫీపై బీజేపీ చేస్తున్న విమర్శలు చూస్తే చేతకాని సన్నాసులు మాట్లాడే



మాట్లాలాగా అనిపిస్తున్నాయని ఏద్దేవా చేశారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఒక్క రాష్ట్రంలో రైతు రుణ మాఫీ చేశారా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరఎస్ పార్టీలు అధికారంలోకి రావాలని ఒకరు, అధికారం కోల్పోయమని ఇంకొకరు అసహనంతో ఉన్నారని అన్నారు. తెలంగాణ కేంద్ర మంత్రులు చవటలు, దద్దమ్మలు అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గడిచిన 11ఏళ్లలో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణపై వివక్ష చూపుతోందని, బీజేపీకి తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ 10 ఏళ్ళు అధికారాన్ని అడ్డు పెట్టుకొని విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆర్డీవో, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** బస్తి దావఖాన పనిచేస్తున్న ఉద్యోగులు మెడికల్, నర్సింగ్ , సపోర్టింగ్ స్టాఫ్‌కు పెండింగ్ ఉన్న 4 నెలల వేతనాలను విడుదల చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం నేరుగా వేతనాలు ఇప్పించాలని కోరారు. బస్తీ దావఖనలలో కాంట్రాక్టు విధానంలో నియామకమైన తెలంగాణ రాష్ట్రంలో బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాఫ్‌ను ఈ మధ్యకాలంలో ఏజెన్సీ లకు అప్పగించారని పేర్కొన్నారు. బస్తి దావఖన సపోర్టింగ్ స్టాఫ్ అందరిని కాంట్రాక్టు విధానం తీసుకురావాలని లేదా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారా ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. లేకుంటే రానున్న రోజుల్లో ఉద్యోగులు అందరితో కలిసి ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు.



# ఆకట్టుకున్న ఒగ్గు ప్రదన్శనలు

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, జనగామ జిల్లా ఒగ్గుబీర్ల కళాకారుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఒగ్గు కళా వికాసం భవిష్యత్తు ప్రణాళిక' అనే అంశంపై నిర్వహించిన సదస్సు ఘనంగా జరిగింది. ఒగ్గు బీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒగ్గు ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి డా. ఒగ్గు రవి ,జనగామ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కంచ రాములు, ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం ,జనగామ జిల్లా ఒగ్గు సంఘం అధ్యక్షులు బండి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి జంగిడి సిద్ధులు, ప్రచార కార్యదర్శి బర్ల అనిల్ కుమార్ ,కురుమ సంఘం టౌన్ అధ్యక్షులు బాల్ద మల్లేశం చేతులమీదుగా జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఒగ్గుబీర్ల పూజారులు, బోనాల కోలాటం ఆడబిడ్డల అడుగుల సవ్వడితో జనగామ జిల్లా బీరప్ప గుడి నుండి మొదలైన మల్లన్న శోభాయాత్ర వైభవోపవేతంగా వేదికకు చేరుకుంది. జిల్లాలోని మండలానికి మూడు చొప్పున ఒగ్గు బృందాలు జనారంజకంగా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో స్టేషన్‌గన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒగ్గు కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

